# మా ఆవిడ తెచ్చిన పేచీ ::

రచన :
రామ్‌శ్రీ

ఆనాడు ఆదివారం అవటం చేత అప్పుడే భోజనం చేసి వాలు కుర్చీలో కూర్చున్నా సిగరెట్టు కాల్చుకుంటూ, ఏదో స్మరించుకుంటూ. మావాడికి సుశీలారావు అని నామకరణం చేసేసరికి అందరికీ ఆశ్చర్యమేసింది. అంతేకాక నామీద పోట్లాడిపోవడం...మూతి బిగింపులూ— నానామాటలు జరిగిపోయాయి. ఎవరికి నచ్చని పేరు. మా ఉభయులు మెచ్చిన పేరు....వారివారి తీర్మానాల ప్రకారం నడవలేదని వారందరికి కోపం ఏమిటో!

"ఏమండీ! యీలా అబ్బాయిని ఎత్తుకోండి!" అంటూ అందించింది కాంతం పసివాణ్ణి. నాకు చేతకాలేదు. యిరవై ఆరురోజుల అబ్బాయిని ఏలా ఎత్తుకోవడం చేత కాలేదు. మా ఆవిడ నవ్వింది....ఏలాయితేనేం....వాణ్ణి మెల్లిగా ఒళ్ళో పడుకోపెట్టుకున్నాను.

మా కాంతాన్ని చూచి నవ్వుకున్నాను. నెత్తిన ముసుగు పచ్చి బాలింతరాలు. అనేక మర్యాదలు జరగాలి....నోటి నిండా తమల పాకులు వేసుకుంది. పెదవులు ఎర్రగా వున్నాయి. చెవులో దూది పెట్టుకుంది. ఎంతో అందంగా తయారయిందావిడ....

"కాంతం నీవీవేషంలో అందంగా వున్నావ్" అన్నాను ఆపుకోలేక...

"పోదురూ మరీని" అంది కాంతం అదోరకంగా.... ఆలాకాదు...అంటుండగానే పిల్లవాడు కివ్వుమన్నాడు.... అబ్బ ఎత్తుకోవే! అని అందించాను. ఇంతలో బయట చప్పుడయింది....ఎవరో....కాదు... మా మేనమామ.... ఆశ్చర్యపోయాను. ఎందుకొచ్చాడా అని.

"రా మామయ్యా! యిప్పుడేనా రావటం! ఏమేవ్ కాళ్ళకు నీళ్ళు తీసుకురా!" అని ఒకసారి అరిచాను.

"వద్దులేరా! అబ్బాయి....నేను పొద్దుటేవచ్చానుగా.." అంటూ ..."అదికాదురా. ఏమిటో...పెద్దవాళ్ళు అందరూ వెళ్ళిపోయారు... నేనే మిగిలాను.., నామాట కాదనకు.... ఏమిటో చెప్తున్నాను అనుకోకు...నా మాట విని మీవాడికి మీ అక్కయ్య కూతురు లక్ష్మిని చేసికోండి... బంధుత్వాలు కలుస్తాయి...." అని ఏదో చెప్పుకుని పోయినాడు గాని నేను విన్పించుకోలేదు.

"అది కాదు కాంతం. నీవైనా చెప్పు...." అని దాని వైపు తిరిగి అనేసరికి ఆవిడ "నాకెందుకు" అంటూ ముఖం చిట్లించుకొని వెళ్ళిపోయింది. మామయ్య యిక మాట్లాడలేక పోయాడు.

"అది సరేలే....భోజనానికి లే!" అన్నాను.

కాంతం వడ్డిస్తూంది. మామయ్య భోజనం చేస్తున్నంత సేపు ఆలోచిస్తూనే వున్నాడు. ఏమనుకుంటున్నాడో ఏమో!....మధ్యమధ్య "ఆహా....ఊ" అని అనుకోవడం చాలసార్లు విన్నాను....కాని అడగలేదు.

"అదికాదురా. రామం....మీఅబ్బాయికీ....ఏది....పసివాడికి....అందరూ చెప్పిడి ఆడవాళ్ళపేర్లు అన్నావనీ.... చివరికి ఆ పేరే పెట్టావని అంటారు...ఏమిట్రా అది. అయినా "సుశీలారావు" ఏమిటి నీముఖం" అని మామయ్య అంటూన్న మాటలలో జోక్యం చేసికోక పోయినా మా ఆవిడ అంది. "అది కాదు బాబాయి... ఏదో..ఏపేరయితేనేం. అని అది పెట్టాం!" అందావిడ. ఇదంతా చెప్పడం యిష్టం లేక మామయ్య ఏమీ అనలేక పోయాడు.

"అది కాదురా. జ్ఞాపకం ఉంచుకో...." అంటూ మామయ్య వెళ్ళిపోయాడు. ఆలోచిస్తూ వాలు కుర్చీలో కూలబడ్డాను....ఏదో స్మృతిపథంలో మెరిసింది.

* * *

"నా జీవితం అంతా చెప్పాడు....నాకు చిన్నపుడే వివాహం అయింది. కాపురానికెళ్ళిన రెండేళ్ళకే ఆయన పోయారని....అప్పటికి నాకు ఆరోమాసం....అని.... తర్వాత పుట్టింటికి చేరాను...ఆదరించే దిక్కు లేకుండా పోయింది. ఏం చేయాలో తోచ లేదు ఆలోచనలో పడ్డాను. మా అమ్మాయికి ఆరోనెల వచ్చింది. పసి

హృదయం....జీవితం వదలుకోడానికీ.,,పసిహృదయాన్ని వదలడానికి యిష్టంలేక సతమత మవుతున్నాను.

ఇంతలో ఒకాయన నన్ను ఆదరించాడు. ఆదరణలో రెండేళ్ళుగడించె....తర్వాత యీస్కూలులోచేరాను....'' అంటూ సుశీల గాథను విన్న మా కాంతం కళ్ళ నీరు రెండుచుక్కలు నేల రాలాయి,..ఇదంతా గమనించాను.

''కాంతం!'' అంటూ లోపలికి అడుగెట్టాను. ఆవిడ లేవబోయింది. ఫర్వాలేదు కూర్చోండి...అంటూ కాఫీ యివ్వు! అన్నాను మామూలు ధోరణిలో....యిద్దరూ లేచి లోపలికి వెళ్ళిపోయాం.

ఆవిడను చూస్తుంటే నాకేదో ఆదరాభిమానాలు పుట్టుకొచ్చాయి. ఏమిటో ఎక్కడో చూచిన, పరిచితకంఠంలా వుంది. ఎక్కడో చూచినట్టు జ్ఞాపకం. జ్ఞాపకం రావడం లేదు.

అడుగుదా మనుకున్నాను కాని నోటిలోనే వుండిపోయాయి మాటలు.

## 2

మా పరిచయాలు-స్నేహాలు-అధికమయ్యాయి. సంవత్సరం గడిచింది. ఆవిడ ఎప్పుడు మాయింటికి వస్తు కబుర్లు చెబుతుండేది. ఎంతో మంచిమనిషి. ఆవిడకూడా ఎంతో ఆప్యాయంగా చూస్తుంది. ఆడది యింటికి వస్తే ఆ పురుషున్ని - స్త్రీని - అనుమానించి, రొదచేసే యీ రోజుల్లో నాకు యిష్టమైన ఆవిడకు యింట్లో యింత మర్యాదలు చేస్తున్నదంటే ఆశ్చర్యం కాక మరేముంది?

''ఏమండీ ! ఆవిడను యిక్కడే వుండమనండీ ! అన్నది ఓకాట మా కాంతం.

''నేను అనడం దేనికి. నీవే అను వుంటారు!'' అంటుండగానే ఆవిడ లోపలికి వచ్చింది.

''అదికాదువదినా. నీవిషయాలు మా అన్నయ్యతో చెబుతున్నాను. నీవూ యిక్కడే మంటున్నాను'' అంది ఆవిడ ముఖంలోకి చూస్తూ. అప్పట్నుంచి ఆవిడ వారి అమ్మాయి యిక్కడే వుంటున్నారు.

కాలం గడచిపోయింది. ఎందుకు అనుమానం వచ్చిందో ఏమో ! ఎన్నడూ కానిది ఆనాడు మా కాంతం పోట్లాటకు లేచింది.

''ఏమో అనుకున్నాను. ఇదా మీవిషయం. ఆవిడను ఎందుకు యింట్లో పెట్టనిచ్చారో నాకర్థం అయింది'' అంటూను నేనాశ్చర్యం పోయాను. అది కాదు కాంతం ఆవిడను నీవేగా పూర్తిచేయకమునుపే గట్టిగా ''మీరెందుకు ఒప్పుకున్నారు'' అంది. ఏం మాట్లాడను. అంటే!

మరునాడు ఓ వుత్తరం వ్రాసి 'అన్నయ్యా! నీ వింత మంచివాడివి అనుకోలేదు. వదినా నన్ను అనుమానించింది. ఆవిడేం తప్పులేదు. ''సోదరి'' అంటూ, ఆ వుత్తరం చూచి కాంతం నీవద్దకు పరుగెత్తుకొచ్చింది.

కాపీలకు నేడే వ్రాయండి.

తుది ఘడియ
(డిటెక్టివ్ నవల) రచన: రాజులు

ప్రాణాల వేట
(డిటెక్టివ్ నవల) రచన: ఆనంద్

తీరిన పగ
(డిటెక్టివ్ & సోషల్ నవల) రచన: రాజులు

నిర్దోషి
(సాంఘిక నవల) రచన: ఆనంద్

నేడే చూడండి
(డిటెక్టివ్ నవల) రచన: రాజులు.

ముద్దులొలికే ముఖచిత్రం.

పాకెట్ సైజులో ఒక్కొక్కదాని వెల 40 నయా పైసాలు మాత్రమే.

ఏజంట్లకు 25% కమీషను సొమ్ము ముందుగా పంపాలి.

వి. పి. పి. పద్ధతిలేదు.

టామీ పబ్లికేషన్స్

చీమకుర్తి, గుంటూరుజిల్లా.

**వేప్రిన్**

దెబ్బలు, కురుపు, తామర, ఎక్జిమా, గజ్జి, సుఖ వ్యాధులవలన కలిగిన పుండ్లు, తేలుకుట్టు, మూలశంఖ, కాల్పులు మొదలైనవాటిని అద్భుతంగా నివారణ చేస్తుంది కొత్తచర్మం త్వరగా వచ్చేటందుకు సహాయ పడుతుంది. ప్రతి ఇంటా తప్పనిసరిగా డాక్టరులా వుండితీరాల్సిన ఔషధం.

$\frac{1}{4}$ ఔ. సీసా అణాలు 9. $\frac{1}{2}$ ఔ. సీసా రు. 1.

**హాలేరిన్**

అతిసారానికి, జిగట, రక్తవిరోచనాలకి
అద్భుతమైన ఔషదం,

అతిసారం, జిగట, రక్తవిరోచనాలు, వాంతులు, జబ్బువల్ల వచ్చిన జ్వరం వీటిని తగ్గించును.

ఆసాధ్యమైన జబ్బులన్నీ ఈ మందుకి
సాధ్యమౌతాయి.

6 మాత్రలు గల పేకెట్ 6 అణాలు.

**క్యాప్సినాల్**

దగ్గు, రొంపల్ని అశ్రద్ధగా చూడకండి,
ఎందుకంటే ఊపిరితిత్తులలో రకరకాల వ్యాధుల్ని తీసుకొస్తుంది. అలా రాకుండా 'క్యాప్సినాల్' సహాయపడుతుంది.

దగ్గులు, రొంపలు, ఇన్‌ఫ్లుయన్‌జా మొదలైన వ్యాధుల్ని నివారణ చేస్తుంది.

6 మాత్రలు గల పేకెట్టు 4 అణాలు.
4 ప్యాకట్లకు తక్కువ వి. పి. లో పంపబడదు.

అన్ని షాపులలో దొరుకును.

ధి లస్టర్ మ్యానుఫాక్చరింగ్ కంపెని,
చిక్‌పేట, బెంగుళూరు సిటీ.

నిట్టూర్చాను. ఏం ద్రోహం చేశాను. ఆ పిల్ల ఎక్కడికి పోయిందో ఏమో!

ఆవిడ జ్ఞాపకార్థమే మా అబ్బాయికి "సుశీలారావు" అని పేరుపెట్టుకున్నాం అని నేనాలోచిస్తుంటే. ఇంతలో కాంతం వచ్చి అంది. "ఏమండీ! పెద్దబ్బాయికి వివాహం చేయదలచుకోలేదా! అని మామయ్య ఏదో చెప్పి వెళ్ళాడుగా!

"నా కిష్టం లేదు" అన్నాను గట్టిగా.

"ఏమిటండి యిష్టం నామాట వినండి" అంది ఆవిడ. నేనేం మాట్లాడలేను. "నాయిష్టం అయిన పిల్లను చేస్తారా!" అన్నది కాంతం. మామయ్య సంబంధం. కాకుంటే సరే అనుకొని 'సరే' అన్నాను.

"ఇదిగో? యీ అమ్మాయి!" అంటూ 'లక్ష్మి' అని పిల్చింది. లక్ష్మి అనగానే నాకు గుండెలో ఏదో కొట్టు కుంది అనిపించింది. మా ఆవిడ అంది "మీ లక్ష్మి కాదు లెండి!" అని గుండె దిట్ట పరచుకొన్నాను.

"ఎక్కడో చూచిన ముఖం" అనుకుంటుండగానే ఉదయం గుర్తు పట్టానండి. ప్రక్కయింటికి వచ్చింది. వాళ్ళమ్మ ఏదో స్కూలులో పని చేస్తుందట" అన్నది ఆహా.

"ఎవరు!" అన్నాను ఆప్యాయంగా. 'మీ చెల్లెలు సుశీ" అన్నది తాఫీగా.

ఆశ్చర్యపోయాను. పోయిన ప్రాణం లేచివచ్చినట్ట యింది. ఏం చేయాలో తోచక పద కాంతం వెళ్ళొద్దాం అన్నాను గద్గదఃస్వరంతో.

"సుశీ! మీ అన్నయ్య వచ్చారు తియ్యమ్మ!" అంది మా కాంతం. తలుపు తెరచుకొంది.

"అవును సుశీ! నీ కూతుర్ని నా కోడలుగా చేసి కొంటాను" అన్నది కాంతం. నేను 'ఊ' కొట్టాను. ఆవిడ ఉప్పొంగి పోయింది.

అందరమూ కలసి యింటిలో అడుగు పెట్టాం. మా యింట్లో అలజడిగా వుంది. ఓముల పటం కన్పడింది. జ్ఞాపకం వచ్చింది. అక్కడకు పరుగెత్తాను మీచిన్నపుడు తీయించుకున్న ఫొటో! ఆ...ఆశ్చర్యపోయాను.

"కాంతం! సుశీ! నిజంగా నీ వదినే!" అనగల్గాను "యింకేం అంతే కాదు. నీ వియ్యపురాలుకూడాను" అంది కాంతం నవ్వుతూ.